# స్థాయీ సంఘ సాధారణ సమావేశపు నోటీసు

విజయవాడ నగరపాలక సంస్థ స్థాయీ సంఘ సాధారణ సమావేశము, ఎజెండాలో పొందుపరచిన అంశములను చర్చించుటకుగాను **ది.30-07-2015 గురువారం ఉదయం గం.10.30ని.లకు** విజయవాడ నగరపాలక సంస్థ సభా హాలు నందు జరుగును. కావున, సభ్యులందరు హాజరు కాగోరుచున్నాను.

నగరపాలక సంస్థ కార్యాలయము, సెక్రటరీ i/c.,
విజయవాడ, తేది: 25-07-2015. విజయవాడ నగరపాలక సంస్థ.

## ఎ జెం డా

1/127- ది.04-07-2015 శనివారము జరిగిన స్థాయీ సంఘ సాధారణ సమావేశపు తీర్మానములను ధృవపరచుట.

2/128 - విజయవాడ నగరపాలక సంస్థకు చెందిన లబ్బీపేట బృందావన కాలనీలోగల నగరపాలక సంస్థకు చెందిన 15 ఫ్లాటులను అద్దెకిచ్చు విషయములో ఆఫీసు వారిచే ప్రవేశపెట్టబడిన ప్రతిపాదనపై పూర్తి సమాచారముతో తదుపరి సమావేశము నందు ఉంచవలసినదిగా ది.04-07-2015న గల స్థాయీ సంఘము వారి తీర్మానము నెం.95ను చదవడమైనది.

విజయవాడ నగరపాలక సంస్థకు చెందిన లబ్బీపేట బృందావన కాలనీలోని A Block నందు 1532 చ.గ. స్థలములో గల ఆఫీసర్స్ క్వార్టర్స్ నిరుపయోగముగా వుండి ఏవిధమైన ఆదాయము లేక నివాసయోగ్యముగా లేకపోవుట వలన సదరు క్వార్టర్సు స్థానములో రెసిడెన్షియల్ అపార్టుమెంట్లను, బిల్డ్ మరియు షేర్, PPP విధానములో నిర్మించు ప్రతిపాదన ది:1-10-2007వ తేది గల జి.ఓ. ఆర్.టి.నెం.1202 నందు ప్రభుత్వము వారిచే ఆమోదించబడినది. పై స్థలములో నిర్మించబడిన మొత్తము 30 రెసిడెన్షియల్ అపార్టుమెంట్ ఫ్లాట్స్‌లో 50% నగరపాలక సంస్థకు మిగిలిన 50% బిల్డర్ స్వాదీ పరచుకొని విక్రయించుకొనే ప్రతిపాదనతో విశాఖ ఇన్‌ఫ్రా ప్రాజెక్ట్ ప్రైవేట్ లిమిటెడ్ వారిచే అపార్టుమెంట్లు నిర్మాణము చేయుట జరిగినది. సదరు ప్రాజెక్ట్ వివరములు ఈ దిగువ పేర్కొనబడినవి.

### ప్రాజెక్ట్ వివరములు

1) యన్.టి.యస్. నెం.75, బృందవన కాలనీ, రెవిన్యూ, వార్డు నెం.11, బ్లాక్ నెం.4, డోర్ నెం.40-15/1-19/3, 19/4, 19/5
2) స్థల విస్తీర్ణము 1566 చ.గ
3) ప్రాజెక్ట్ కాంట్రాక్టరు M/s. విశాఖ ఇన్‌ఫ్రా ప్రాజెక్ట్ ప్రైవేట్ లిమిటెడ్, విశాఖపట్నం.
4) ప్రాజెక్ట్ అంచనా రూ.3 కోట్లు
5) ప్రాజెక్ట్ ఆమోదపు జి.ఓ.ఆర్.టి.నెం.1202, తేది.01-10-2007
6) మొత్తము బిల్ట్అప్ ఏరియా 36,000 చ.అ, మొత్తము ఫ్లాట్లు=30, **(50:50 పార్టనర్ షిప్)**
7) కార్పోరేషన్ వాటా 15 ఫ్లాట్లు (2 బెడ్ రూమ్స్ 4, 3 బెడ్ రూమ్స్ 11)
8) మొత్తము కార్పోరేషన్ వాటకు వచ్చిన బిల్ట్అప్ ఏరియా 15,830.97 + కామన్ ఏరియా 6017 = 21,847 చ.అ.లు.
9) కార్పోరేషన్ కు అందజేసిన తేది.05-05-2012.

లబ్బీపేట, బృందావన్ కాలనీలోగల బృందావన్ ఫ్లాటులలో నగరపాలక సంస్థకి చెందిన 15 ఫ్లాటులను విక్రయించు నిమిత్తము ప్రియాంబుల్ తయారుచేసి కౌన్సిల్ వారి ముందుంచగా ది:09-02-2015న గల కౌన్సిల్ తీర్మానము నెం.807 నందు టెండరు-కం-బహిరంగ వేలము ద్వారా విక్రయించకుండా లీజుకు యిచ్చుటకు గల అవకాశములను పరిశీలించవలసినదిగా తీర్మానించడమైనది.

బిల్డర్ వాటా 15 రెసిడెన్షియల్ అపార్టుమెంట్ ఫ్లాట్స్ బిల్డర్చే విక్రయించబడినవి. సదరు మిగిలిన 15 ఫ్లాట్స్ను విజయవాడను రాష్ట్ర రాజధానిగా ప్రకటించిన నేపథ్యములో వివిధ శాఖలకు చెందిన అధిపతులకు నెల అద్దె చెల్లించు పద్ధతిపై లీజుకు ఇచ్చు నిమిత్తం సదరు ఫ్లాట్లును రిజర్వులో ఉంచడమైనది. సదరు ఫ్లాటులలో 3 బెడ్ రూం ఫ్లాటుకు రూ.15,000/- మరియు 2 బెడ్ రూం ఫ్లాటుకు రూ.12,000/-లు చొప్పున నెల అద్దె నిర్ణయించుట జరిగినది.

సదరు 15 ఫ్లాటులలో 5 ఫ్లాటులను ఈ దిగువ తెలిపిన వివిధ శాఖలకు చెందిన అధిపతులకు నెల అద్దె చెల్లించు పద్ధతిపై లీజుకు ఇచ్చుట జరిగినది.

| వరుస నెం. | ఫ్లాటు నెం. | లీజు దారుని పేరు | స్వాధీనము చేసిన తేది. |
|---|---|---|---|
| 1 | 201<br>3 Bed room | శ్రీ జి.ఏ. సూర్యనారాయణ, సెక్రటరి<br>A P C R D A కమీషనరు | 17-03-2015 |
| 2 | 204<br>3 Bed room | కుమారి. జి. శ్రీజన<br>అసిస్టెంట్ ట్రైని కలెక్టర్ | 15-04-2015 |
| 3 | 305<br>3 Bed room | పి. శ్రీధర్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజి,<br>A P C R D A | 29-04-2015 |
| 4 | 101<br>3 Bed room | జె.వి.వి.సత్యనారాయణ మూర్తి,<br>3వ మెట్రోపాలిటన్ మేజిస్ట్రేట్ | 15-06-2015 |
| 5 | 601<br>3 Bed room | సెక్రటరీ, బోర్డు ఆఫ్ ఇంటర్మీడియట్ | 01-07-2015 |

కావున, లబ్బీ పేట, బృందావన్ కాలనీలో గల బృందావన్ ఫ్లాటులలో నగరపాలక సంస్థ వాటాకు చెందిన 15 ఫ్లాటులలో పైన తెలిపిన వారికి 5 ఫ్లాట్స్ను కేటాయించగ మిగిలిన 10 ఫ్లాట్స్ను వివిధ శాఖలకు చెందిన అధిపతులకు కేటాయించు నిమిత్తము రిజర్వ్లో ఉంచుటకు మరియు సదరు 15 ఫ్లాట్లుకు ఆఫీసు వారు నిర్ణయించిన నెల అద్దె లేదా సదరు అధిపతుల H.R.A. ను పరిగణనలోనికి తీసుకొని ఏది తక్కువ అయితే దానిని నెల అద్దెగా నిర్ణయించుటకు గాను స్థాయి సంఘము వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవటమైనది.

(Rc.N5-44842/2005)

3/129- విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలోని ఈ క్రింద పేర్కొనబడిన పుష్కర పే అండ్ యూజ్ టాయిలెట్లు కాంప్లెక్సులు మొత్తము రిపేరులలో ఉన్నవనియు సదరు టాయిలెటు కాంప్లెక్సుల మొత్తము రిపేర్లు చేయుటకు సుమారు రూ.15,82,845/-ల చొప్పున ఖర్చు అగునని, ఒక్కొక్క టాయిలెట్ కాంప్లెక్స్ నుండి ఒక సంవత్సరమునకు రూ.2,41,800/-ల చొప్పున వసూళ్లు అగునని, టాయిలెట్ కాంప్లెక్స్ నిర్వాహణ చేయుటకు ఒక నెలకు రూ.2,64,000/-లు అంచనాలతో ఖర్చు అగునని 10 సంవత్సరముల పాటు పే అండ్ యూజ్ పద్ధతిలో నిర్వహించగలవారమని లేదా విజయవాడ నగరపాలక సంస్థ రిపేర్లు అన్ని చేయించి స్వాధీనపరిచిన యెడల నిర్వహించగలమని సులభ ఇంటర్నేషనల్ సోషల్ సర్వీస్ ఆర్గనైజేషన్ వారు ధరఖాస్తు చేసుకొనియున్నారు.

దానిపై స్టాండింగ్ కమిటీ తీర్మానము నెం.21/83, తేది.23-05-2015 ప్రకారము వేరే సంస్థల నుండి వచ్చిన అర్జీలు స్వీకరించి తదుపరి సమావేశమునందు ఉంచవలసినదిగా తీర్మాణము చేసినారు.

విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలోని పుష్కర పే అండ్ యూజ్ టాయిలెట్స్ కాంప్లెక్స్లు.

| వరుస నెం. | టాయిలెట్ కాంప్లెక్స్ వివరములు |
|---|---|
| 1 | ఉడా పార్కు RTC బస్స్టాండ్ వద్ద |
| 2 | ఏలూరు లాకులు వద్ద |
| 3 | హనుమంతరాయ ఫిష్ మార్కెట్ |
| 4 | సర్కిల్ ఆఫీసు-III |
| 5 | యనమలకుదురు |
| 6 | పటమట రైతు బజారు |
| 7 | తారకనగర్ డొంకరోడ్డు |

| | |
|---|---|
| 8 | పద్మావతి ఘాట్ |
| 9 | రాజీవ్‌గాంధీ మార్కెట్ వద్ద |
| 10 | రాణిగారితోట |
| 11 | ఇందిరాగాంధీ స్టేడియం |
| 12 | సివిల్ కోర్టు |
| 13 | లెనిన్ సెంటర్ |
| 14 | ట్యాక్సిస్టాండ్, ఆర్.టి.సి బస్‌స్టాండు వద్ద |
| 15 | లారీస్టాండ్, భవానిపురం |
| 16 | వి.యం.సి ఆఫీసు, పూల మార్కెట్ వద్ద |
| 17 | మహాత్మాగాంధీ రోడ్డు, ఇందిరాగాంధీ మునిసిపల్ స్టేడియం వద్ద |

పై తెలియపర్చబడిన టాయిలెట్ కాంప్లెక్స్‌లను రిపేర్లు చేయించి పే అండ్ యూజ్ పద్ధతిలో నిర్వాహణ చేయుటకు ఈ క్రింద పేర్కొనబడిన వివిధ సంస్థల వారు ధరఖాస్తు చేసుకొనినారు.

| **వరుస నెం.** | **ఆర్గనైజేషన్ పేరు** | **టాయిలెట్లు కేటాయించిన్నట్లయితే చెల్లించుటకు అంగీకరించిన మొత్తము మరియు యితర అంశములు** | **కోరిన టాయిలెట్ కాంప్లెక్స్‌ల సంఖ్య** | **కేటాయింపు కోరిన పిరియడ్ (సంవత్సరములు)** |
|---|---|---|---|---|
| 1 | సులభ ఇంటర్నేషనల్ సోషల్ సర్వీస్ ఆర్గనైజేషన్ | 1. టాయిలెట్లు మొత్తం రిపేర్లు చేయుటకు సుమారు 15.82 లక్షలు ఖర్చు అగునని, నెగోషియేషన్ తదుపరి తమ సొంత ఖర్చులతో రిపేరు పనులు ప్రారంబించబడునని తెలియచేసినారు.<br>1. మొత్తం టాయిలెట్ కాంప్లెక్సులపై ఒక నెలకు రూ.2.41 లక్షలు వచ్చునని, సదరు టాయిలెట్ కాంప్లెక్స్‌లపై రూ.2.64 లక్షలు ఖర్చు అగునని కావున ఎటువంటి రుసుము ఆఫర్ చేయలేమని, 3 నెలలుపాటు కార్పోరేషన్ అధికారుల సమక్షములో టాయిలెట్ కాంప్లెక్స్‌లను నిర్వహించి ఒక నెలకు ఎంత వసూళ్లు అవుతున్నదో దాని ప్రకారము రేటు నిర్ణయించగలమని తెలియజేసినారు. | 16 | 10 |
| 2 | హైటెక్ శానిటేషన్ | 1) టాయిలెట్ కాంప్లెక్స్‌లను రిపేర్లు చేయు నిమిత్తం రూ.20 లక్షల నుండి 25 లక్షల వరకు ఖర్చు అవుతున్నదని, టాయిలెటు కాంప్లెక్స్‌లు మొత్తం సొంత ఖర్చులతో రిపేర్లు చేయించగలమని తెలియజేసినారు.<br>2) సదరు టాయిలెట్ కాంప్లెక్స్‌లు వినియోగించుకున్నందుకుగాను ఒక సంవత్సరమునకు రూ.10 లక్షలు చెల్లించగలమని తెలియజేసినారు. | 15 | 7 |

| | | | | |
|---|---|---|---|---|
| 3 | ఎ.పి సంస్కార్ శానిటేషన్ | 1). టాయిలెట్ రిపేర్ల ఖర్చు రూ.18,28,545/-.<br>2). ఒక్కొక్క టాయిలెట్ కాంప్లెక్స్ నుండి ఒక సంవత్సరమునకు రూ.2,43,000/-లు ఆదాయము వచ్చునని, టాయిలెటు కాంప్లెక్స్‌లకు మేయింటినెన్సు నిమిత్తం ఒక నెలకు రూ.2,36,000/-లు ఖర్చు అగునని తెలియచేసినారు.<br>3). సంవత్సరమునకు రూ.10,30,000/-లు చెల్లించగలమని తెలియజేసినారు. లేదా టాయిలెటు కాంప్లెక్సులు రిపేర్లు పూర్తి అయిన తదుపరి 2 నెలల వరకు కార్పోరేషన్ అధికారుల పర్యవేక్షనలో పైలట్‌చేసిన పద్ధతిపై ఎంత వసూళ్లు అవుతుందో పరిశీలించిన తదుపరి నెగోషియేషన్ ద్వారా చెల్లించగలనని తెలియజేసినారు. | 16 | 10 |
| 4 | ఉజ్వల శానిటేషన్ సోషల్ సర్వీస్ ఆర్గనైజేషన్ | టాయిలెట్ కాంప్లెక్స్‌లు మొత్తం రిపేర్లు చేయుటకు సొంత ఖర్చులు భరించగలమని, కార్పోరేషన్ వారికి కంట్రిబ్యూషన్ చెల్లించుటకు సిద్ధముగా ఉన్నామని తెలియజేసినారు. | 14 | - |
| 5 | సులభ చైతన్య సోషల్ సర్వీస్ ఆర్గనైజేషన్ | 1) సాంకేతికముగా పబ్లిక్ టాయిలెట్సులను రిపేర్లు చేయుటకు సుమారు 20 లక్షలు ఖర్చు అగునని, సదరు ఖర్చుల మొత్తం సొంతముగా భరించగలమని తెలియజేసినారు మరియు కరెంటు బిల్లులు చెల్లించగలమని తెలియజేసినారు.<br>**3 ప్రొపోజల్స్ ఆఫర్ చేసినారు**<br>1) ఒక సంవత్సరమునకు రూ.9,50,000/-లు చెల్లించగలము లేదా<br>2) టాయిలెట్సు వినియోగించిన పబ్లిక్ నుండి వసూళ్లు చేసిన రుసుముతో కార్పోరేషన్ వారికి యూజర్‌చార్జీలక్రింద కంట్రిబ్యూషన్ చెల్లించగలవారము.అని లేదా<br>3) విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలోని మురికి వాడల పరిదిలో ఉన్న కమ్యూనిటి టాయిలెట్సు మొత్తం క్లీనింగ్ చేయుటకు మరియు వాలంటిరీలను సొంతఖర్చులతో ఏర్పాటు చేయగలనని తెలియజేసినారు. | 16 | 15 |

| | | | | |
|---|---|---|---|---|
| 6 | సాయి శానిటేషన్ | టాయిలెట్ కాంప్లెక్స్‌లు పే అండ్ యూజ్ పద్ధతిపై మేయింటినెన్సు చేయుటకు ఒకనెలకు రూ.75,000/-లు లేదా ఒక సంవత్సరమునకు రూ.9,00,000/-లు చెల్లించగలమని తెలియజేసినారు. | 14 | - |

పైన తెలియపర్చబడిన పుష్కర టాయిలెటు కాంప్లెక్స్‌లను రిపేర్లు చేసి పే అండ్ యూజ్ పద్ధతిపై నిర్వహించుటకు ఆర్గనైజేషన్ వారికి కేటాయించు విషయముపై తగు నిర్ణయము కొరకు స్థాయి సంఘము వారి ముందు ఉంచటమైనది.
(F9-115516/15).

4/130- భవానీపురం, గాంధీబొమ్మ వీధి, GGR Towers D.No.76-10-10/2 గల ఆస్తిలో గౌండు ఫ్లోరు ప్లాటు నెం.1 నందు అసెస్మెంటు నెం.31284/2(Old), 335723(New)పై గల ఆస్తి నందు ప్రజాపిత బ్రహ్మకుమారి సమాజమునకు సంబందించిన విభాగమును ప్రారంభించినారనియు, సదరు ఆస్తినకు గల ఆస్తి పన్ను మినహాయించవలసినదిగా బి.కె.శాంత ఇన్‌చార్జి విజయవాడ బ్రహ్మకుమారి బ్రాంచిలు వారు కోరియున్నారు. మరియు బ్రహ్మకుమారి సమాజము ఇంటర్ నేషనల్ స్పిర్చివల్ చారిటబుల్ ఆర్గనైజేషన్ అనియు వీరు నూతనముగా ఇంటి నెం.76-10-10/2 భవానీపురం, GGR Towers, GF-I నందు నూతనముగా ఒక బ్రాంచిని ప్రారంబించియున్నారనియు సదరు ఆర్గనైజేషను వారికి ఆస్తిపన్ను మినహాయించవలసినదిగా గౌరవనీయులు శ్రీ జలీల్‌ఖాన్, యం.యల్.ఎ., విజయవాడ (పశ్చిమ) వారి లేఖ ద్వారా కోరినారు.

సదరు ఆస్తి విజయవాడ నగరపాలక సంస్థ రెవెన్యూ వార్డు నెం.3 D.No.76-10-10/2, GGR Towers, G.F, Flat No.1, గాంధీబొమ్మ రోడ్డు, భవానీపురం నందు అసెస్మెంటు నెం.31284/2(Old), 335723(New) పై ప్రజాపిత బ్రహ్మకుమారి ఐశ్వర్య విశ్వవిధ్యాలయ, వి.కె.సవిత, సబ్ జోన్ ఇన్‌చార్జి, పేరున ది.01-04-2014 అర్ధ సంవత్సరము నుండి రూ.5,057/-లు ఆస్తిపన్ను విధించబడి ఉన్నదనియు సదరు ఆస్తిపన్ను తేది.31-03-2015 వరకు చెల్లించియున్నారనియు మరియు సదరు ఆస్తినందు ఆధ్యాత్మిక కార్యక్రమములు, భజనలు, సత్సంగములు మొదలగు కార్యక్రములు నిర్వహించబడుచున్నదనియు మరియు సదరు ఆస్తిని నివాసమునకు గాని లేక వ్యాపారమునకు గాని ఉపయోగంచుటలేదనియు, కావున సదరు ఆస్తిపన్ను నుండి జనరల్ ట్యాక్సు మినహాయింపు ఇవ్వవచ్చు అనియు సంబంధిత అధికారులు క్షేత్రస్థాయి పరిశీలనలో తెలియపరచినారు.

కావున నగరపాలక సంస్థ రెవెన్యూ వార్డు నెం.3 అసెస్మెంటు నెం.31284/2(Old), 335723(New) గల ఆస్తి మొత్తము ఆధ్యాత్మిక కార్యక్రమములు, భజనలు, సత్సంగములు తదితర కార్యాక్రమములకు మాత్రమే ఉపయోగించుచున్నందున హైదరాబాదు మున్సిపల్ కార్పొరేషను యాక్టు సెక్షన్ 202 (1)(b) ప్రకారము సదరు ఆస్తిపన్ను నుండి జనరల్ ట్యాక్సును మినహాయింపు ఇవ్వవచ్చును.

అసెస్మెంటు నెం.31284/2(Old), 335723(New) గల ఆస్తి మొత్తమును ఆధ్యాత్మిక కార్యక్రమములకు వినియోగించుచున్నందున ది.01-04-2015 అర్ధ సంవత్సరము నుండి జనరల్ ట్యాక్సు రూ.1989/-లు మినహాయించుచూ మిగిలిన సర్వీసు చార్జీలు రూ.2562/-లు మరియు యూజర్ చార్జీలు వసూలు చేయుటకుగాను తగు నిర్ణయము కొరకు స్థాయీ సంఘము వారి ముందు వుంచిన ఆఫీసు సూచనను చదవడమైనది.
(ఆర్.సి.ఎ1-156867/2014)

5/131- విజయవాడ నగరములో పట్టణ పేదరికమును నిర్మూలన నిమిత్తము ఇందిరాక్రాంతి పథకము (IKP) అర్బన్ అమలుపరచుటలో భాగముగా స్వయం సహాయక సంఘాలను బలపరచుటకు మరియు ఇతర ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమములను అమలుపరచుటకు అర్బన్ కమ్యూనిటీ డెవలప్‌మెంటు (యు.సి.డి) విభాగము నందు తాత్కాలిక కాంట్రాక్టు పద్ధతిలో నెలకు గౌరవ వేతనము ఒక్కొక్కరికి రూ.9,000/- చెల్లించు పద్ధతిపై 21 మంది కమ్యూనిటీ ఆర్గనైజర్లను, ఒక్కొక్కరికి రూ.10,000/-లు చెల్లించు పద్ధతిపై 2 జూనియర్ స్పెషలిస్టులను మరియు రూ.20,000/- లు చెల్లించు పద్ధతిపై స్పెషలిస్టు లైవ్‌లీహుడ్‌లను కృష్ణాజిల్లా సమాఖ్య వారు విజయవాడ నగరపాలక సంస్థ నందు పనిచేయుటకు పంపియున్నారు.

నగరపాలక సంస్థ నందు ప్రస్తుతము 21 కమ్యునిటీ ఆర్గనైజర్లు ఒక జూనియర్ స్పెషలిస్టు మరియు ఒక స్పెషలిస్టు పనిచేయుచున్నారు.

స్థాయీ సంఘము వారు తీర్మానము నెం.1802 తేది: 30.06.2014 ప్రకారము పై తెలిపిన వారి కాంట్రాక్టు కాలము ది.18.06.2014 నుండి 17.05.2015 వరకు కాంట్రాక్టు కాలపరిమితి పొడిగింపుకు ఆమోదించియున్నారు. సదరు కమ్యునిటీ ఆర్గనైజర్ల కాంట్రాక్టు కాలపరిమితి ది.17.05.2015 తో ముగిసియున్నది. సదరు కమ్యునిటీ ఆర్గనైజర్లకు జీతము 30.04.2015 వరకు చెల్లించుట జరిగినది.

సదరు కమ్యునిటీ ఆర్గనైజర్ల సేవలు క్షేత్ర విభాగములో ఇంకనూ అవసరమైవున్నందున వారి సేవలను ఒక రోజు అనగా ది.18.05.2015 నిలుపుదల చేసి ది.19.5.2015 నుండి 18.4.2016 వరకు అనగా 11 నెలల కాలముపాటు కాంట్రాక్టు కాలమును ఈ క్రింది చూపిన విధముగా పొడిగించుటకు ప్రతిపాదించడమైనది.

| వరుస నెం. | కమ్యునిటీ ఆర్గనైజరు పేరు | కాంట్రాక్టు ముగియు తేది | ప్రతిపాదన పొడిగించు కాలము | గౌరవ వేతనము రూ. |
|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 |
| 1 | బి.సుబ్రమణ్యం | 17.05.2015 | 19.05.2015 to 18.04.2016 | 9,000/- |
| 2 | ఎ .వి.యన్ సుగుణ | 17.05.2015 | 19.05.2015 to 18.04.2016 | 9,000/- |
| 3 | జి.యస్.సుజాత | 17.05.2015 | 19.05.2015 to 18.04.2016 | 9,000/- |
| 4 | ఆర్.డి.వి.కిశోర్ | 17.05.2015 | 19.05.2015 to 18.04.2016 | 9,000/- |
| 5 | కె.విద్యాసాగర్ | 17.05.2015 | 19.05.2015 to 18.04.2016 | 9,000/- |
| 6 | సి.హెచ్.నాగమణి | 17.05.2015 | 19.05.2015 to 18.04.2016 | 9,000/- |
| 7 | యన్.యన్.వి.కనకదుర్గ | 17.05.2015 | 19.05.2015 to 18.04.2016 | 9,000/- |
| 8 | యం.కొండబాబు | 17.05.2015 | 19.05.2015 to 18.04.2016 | 9,000/- |
| 9 | బి.స్వాతి | 17.05.2015 | 19.05.2015 to 18.04.2016 | 9,000/- |
| 10 | కె.రాధాకుమారి | 17.05.2015 | 19.05.2015 to 18.04.2016 | 9,000/- |
| 11 | కె.శ్రీనివాసరావు | 17.05.2015 | 19.05.2015 to 18.04.2016 | 9,000/- |
| 12 | కె.స్వరూపరాణి | 17.05.2015 | 19.05.2015 to 18.04.2016 | 9,000/- |
| 13 | జె.సునీత | 17.05.2015 | 19.05.2015 to 18.04.2016 | 9,000/- |
| 14 | పి.నాగలక్ష్మి | 17.05.2015 | 19.05.2015 to 18.04.2016 | 9,000/- |
| 15 | కె.విజయభవానీ | 17.05.2015 | 19.05.2015 to 18.04.2016 | 9,000/- |
| 16 | వి.కిరణ్మయి | 17.05.2015 | 19.05.2015 to 18.04.2016 | 9,000/- |
| 17 | డి.జ్యోతి | 17.05.2015 | 19.05.2015 to 18.04.2016 | 9,000/- |
| 18 | కంబాల బాబు | 17.05.2015 | 19.05.2015 to 18.04.2016 | 9,000/- |
| 19 | జి.ప్రసాద్ | 17.05.2015 | 19.05.2015 to 18.04.2016 | 9,000/- |
| 20 | బి.నాగరయ్య | 17.05.2015 | 19.05.2015 to 18.04.2016 | 9,000/- |
| 21 | ఆర్.లోకేశ్వరరావు | 17.05.2015 | 19.05.2015 to 18.04.2016 | 9,000/- |
| 22 | డి.పావని, జూ.స్పెషలిస్టు | 17.05.2015 | 19.05.2015 to 18.04.2016 | 10,000/- |
| 23 | యల్.రవికుమార్, స్పెషలిస్టు, లైవ్‌లీహుడ్ | 17.05.2015 | 19.05.2015 to 18.04.2016 | 20,000/- |

పై పట్టికలో చూపబడిన వారికి సంబంధించిన 11 నెలల జీతముల వివరములు ఈ దిగువ చూపడమైనది.

| | | |
|---|---|---|
| 21 x Rs.9,000/- x 11 | = | Rs. 20,79,000/- |
| 1 x Rs.10,000/- x 11 | = | Rs. 1,10,000/- |
| 1 x Rs. 20,000/- x 11 | = | Rs. 2,20,000/- |
| | | Rs.24,09,000/- |

పై తెలిపిన 21 మంది కమ్యునిటీ ఆర్గనైజర్లను, ఒక జూనియర్ స్పెషలిస్టు మరియు ఒక స్పెషలిస్టు లైవ్‌లీహుడ్ సేవలను పై సూచింపబడిన కాలములలో ఉపయోగించుకొనుటకు గాను మరియు వారికి 11 నెలల కాలమును గౌరవ వేతనము మొత్తము రూ.24,09,000/-లు పైన తెలియచేసిన విధముగా నగరపాలక సంస్థ జనరల్ ఫండ్స్ నుండి జిల్లా సమాఖ్య వారికి చెల్లించుటకు ఆమోదము

కొరకు స్థాయీ సంఘము వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవడమైనది.
(Rc.U2-137147/2009)

6/132- స్థాయీ సంఘం వారి తీర్మానం నెం.1713, తేది: 26.03.2014 ననుసరించి పట్టణ సమాజాభివృద్ధి విభాగము నందు కాంట్రాక్టు పద్దతిపై రోజుకు రూ.312.50ల వేతనముపై పనిచేయుచున్న శ్రీ కె.అనిల్ కుమార్, ఎలక్ట్రీషియన్-కమ్-అటెండరు గారి కాలపరిమితి ది.18.03.2015 వ తేదితో ముగిసియున్నది.

అర్జీదారుని యొక్క సర్వీసు 17 సం.ల నుండి ప్రతి 89 రోజుల తదుపరి ఒక రోజు నిలుపుదలతో 11 నెలలకు ఒకసారి రెన్యువల్ చేయడం జరుగుచున్నది.

శ్రీ కె.అనిల్ కుమార్ గారు ప్రస్తుతము పట్టణ సమాజాభివృద్ధి విభాగం ద్వారా నిర్వహించు వేడుకలు, ఉత్సవములు, స్వయం సహాయక సంఘాల మీటింగులు, ట్రైనింగులు, గ్రామసభలు నిర్వహణలందు లైటింగు మరియు సౌండు సిస్టమ్‌లు ఏర్పాటు చేయుట మరియు వాటి నిర్వహణ, కుట్టు మిషన్‌లు రిపేరు చేయుట ఇవికాక అవుట్ టపా మొదలగు పనులు నిర్వహించుచున్నాడు. కావున వారి సేవలు యు.సి.డి.క్షేత్ర మరియు ఆఫీసు విభాగాలలో అవసరమైయున్నవి.

యు.సి.డి.విభాగము నందు వారి 16 సంవత్సరముల అనుభవం వలన వారి తదుపరి సేవల ఉపయోగమునూ మరియు యు.సి.డి.విభాగము కాంట్రాక్టు పద్దతిపై సర్వీసు చేయుచున్న 21 మంది కమ్యునిటీ ఆర్గనైజర్లు, 3 జూ. స్పెషలిస్టులు మరియు ఒక స్పెషలిస్టుల సర్వీసులను దృష్టిలో వుంచుకొని అదే పద్దతిపై శ్రీ కె.అనిల్ కుమార్, ఎలక్ట్రీషియన్-కమ్-అటెండరు గారి సర్వీసును మరియొక 11 నెలల కాలము పాటు అనగా ది.19.03.2015 నుండి ది.18.02.2016 వరకు ప్రతి 89 రోజుల తదుపరి ఒక రోజు నిలుపుదలతో ప్రస్తుతము చెల్లించుచున్న వేతనము రోజుకు రూ.312.50 ల చొప్పున పొడిగించు విషయములో నిర్ణయము తీసుకొను నిమిత్తము వ్రాసిన ఆఫీసు సూచన చదవడమైనది.
(Rc.U2-137147/2009)

7/133- విజయవాడ నగరపాలక సంస్థ ట్రక్ మౌంటెడ్ స్వీపింగ్ మెషిన్స్ 2 నెంబర్లు అద్దె పద్ధతిపై 75 రోజుల కొరకు రూ.49.56 లక్షలకు జనరల్ బడ్జెట్ నుండి కేటాయింపులతో అత్యవసరముగా టెండర్లు పిలవబడి M/s.Ananya Enviro Engineers వారికి అంచనా విలువ పై 1.12% తక్కువకు వర్క్ అర్డర్ ఇవ్వబడినది.

కావున, ట్రక్ మౌంటెడ్ స్వీపింగ్ మెషిన్స్ 2 నెంబర్లు అద్దె పద్ధతిపై 75 రోజుల కొరకు రూ.49.56 లక్షలకు జనరల్ బడ్జెట్ నుండి ఖర్చు చేయుటకు ఆఫీసు వారు అత్యవసరముగా తీసుకున్న చర్యలకు రాటిఫికేషన్ నిమిత్తం స్థాయీ సంఘము వారి ముందు ఉంచిన ఆఫీసు సూచన చదవటమైనది.
(Rc.V1-125089/2015)

8/134- విజయవాడ నగరపాలక సంస్థ, సర్కిల్-1 & 2 పరిధిలో వివిధ రిజర్వాయర్ల పరిధిలోని నీటి సరఫరా వ్యవస్థ నిర్వహణకు అవసరమైన SCADA సిస్టమ్‌కు కావలసిన స్పేర్ పార్టులు మరియు పాడైపోయిన ఐటమ్స్‌ను సరఫరా చేయుటకు రూ.48.00 లక్షలకు జనరల్ బడ్జెట్ నుండి కేటాయింపులతో అత్యవసరముగా టెండర్లు పిలవబడి M/s.Efftronics Systems Pvt. Ltd., వారికి అంచనా విలువకు వర్క్ అర్డర్ ఇవ్వబడినది.

కావున, సర్కిల్-1 & 2 పరిధిలో వివిధ రిజర్వాయర్ల పరిధిలోని నీటి సరఫరా SCADA నిర్వహణకు కావలసిన స్పేర్ పార్టులు మరియు పాడైపోయిన ఐటమ్స్‌ను సరఫరా చేయుటకు రూ.48.00 లక్షలకు జనరల్ బడ్జెట్ నుండి ఖర్చు చేయుటకు ఆఫీసు వారు అత్యవసరముగా తీసుకున్న చర్యలకు రాటిఫికేషన్ నిమిత్తం స్థాయీ సంఘము వారి ముందు ఉంచిన ఆఫీసు సూచన చదవటమైనది.
(Rc.E6-128661/2015)

9/135- విజయవాడ నగరపాలక సంస్థ, సర్కిల్-3 పరిధిలో వివిధ రిజర్వాయర్ల పరిధిలోని నీటి సరఫరా వ్యవస్థ నిర్వహణకు అవసరమైన SCADA సిస్టమ్‌కు కావలసిన స్పేర్ పార్టులు మరియు పాడైపోయిన ఐటమ్స్‌ను సరఫరా చేయుటకు రూ.47.00 లక్షలకు జనరల్ బడ్జెట్ నుండి కేటాయింపులతో అత్యవసరముగా టెండర్లు పిలవబడి M/s.Efftronics Systems Pvt. Ltd., వారికి అంచనా విలువకు వర్క్ అర్డర్ ఇవ్వబడినది.

కావున, సర్కిల్-3 పరిధిలో వివిధ రిజర్వాయర్ల పరిధిలోని నీటి సరఫరా SCADA నిర్వహణకు కావలసిన స్పేర్ పార్టులు మరియు పాడైపోయిన ఐటమ్స్‌ను సరఫరా చేయుటకు రూ.47.00 లక్షలకు జనరల్ బడ్జెట్ నుండి ఖర్చు చేయుటకు ఆఫీసు వారు అత్యవసరముగా తీసుకున్న చర్యలకు రాటిఫికేషన్ నిమిత్తం స్థాయీ సంఘము వారి ముందు ఉంచిన ఆఫీసు సూచన చదవటమైనది.

(Rc.E6-128662/2015)

10/136- ది.07-05-2013 తేది, నెం.1/1335 గల స్థాయీ సంఘము వారి తీర్మానము చదవడమైనది.

సదరు స్థాయీ సంఘము వారి తీర్మానము నందు, ది.03-08-2012 తేది, నెం.498 గల ప్రభుత్వ ఉత్తర్వుల యందు కమీషనరు, విజయవాడ నగరపాలక సంస్థ వారిని వృత్తిపన్ను కలెక్షను ఏజంటుగా నియమించుట జరిగినదని తెలుపుచు, మరియు పూర్తి స్థాయీలో సబ్బందిని నియమించెవరకు ప్రొఫెషను టాక్సు కన్సల్టెంటుగా ఒక రిటైర్డు ఎ.సి.టి.ఓ., శ్రీ కె.రవికిరణ్ గారిని నెలకు రూ.20,000/-ల గౌరవ వేతనంపై ది.02-05-2013 నుండి ది.31-10-2013 వరకు నియమించుట జరిగియున్నది. తదుపరి ది.20-12-2013 తేది, నెం.1527/13 గల స్థాయీ సంఘము వారి తీర్మానము నందు వారి సేవలను ది.02-11-2013 నుండి ది.30-04-2014 వరకు పొడిగించుట జరిగినది. తదుపరి తేది.30-06-2014, నెం.1799/2014 గల స్థాయీ సంఘము వారి తీర్మానము నందు వారి సేవలను ది.02-05-2014 నుండి ది.30-10-2014 వరకు పొడిగించుట జరిగినది. సదరు ప్రొఫెషను టాక్సు కలెక్షను కొరకు పూర్తి స్థాయిలో సిబ్బందిని నియమించుట జరిగియుండలేదు. వృత్తిపన్ను చెల్లింపు దారులచే ట్రెజరీ నందు డిపాజిట్ చేయబడిన సొమ్మును రికన్సైల్ చేయు విషయములోను మరియు వృత్తిపన్ను కొరకు సపరేటు మాడ్యులు తయారు చేయబడి అందు చెల్లింపు వివరములు నమోదు చేయించవలసి యున్నందువలనను, సదరు పన్నులు నిర్వహింపచేయు విషయములో వృత్తిపన్ను కన్సల్‌టెంటుగా పనిచేయుచున్న శ్రీ కె.రవికిరణ్ గారి సేవలు అత్యవసరమై యున్నందున వారి సేవలను మరియొక 6నెలల కాలమునకు వరకు అనగా తేది.02-11-2014 నుండి ది.30-04-2015వరకు ఉపయోగించుకొనుట జరిగినది. కావున ఆఫీసు వారి చర్యను ర్యాటిఫై చేయుచు, సదరు కాలమునకు నెలకు గౌరవవేతనము రూ.20,000/-లు చొప్పున చెల్లించుటకు గాను స్థాయీ సంఘము వారి ఆమోదము కొరకు పంపిన ఆఫీసు సూచన చదవడమైనది.

(ఆర్.సి.ఎ1-143782/2012)

11/137- శ్రీ కె.ప్రకాష్, ఆర్.జి.యమ్. వారు ది.06-01-2015న గల అర్జీనందు తన భార్య అయిన శ్రీమతి కె.రూపలత గారికి "Left Eye Cataract" చికిత్స నిమిత్తము వాసన్ ఐ కేర్ హాస్పిటల్, విజయవాడ నందు ది.03-12-2014 నుండి ది.04-12-2014 వరకు హాస్పటల్ నందు ట్రీట్‌మెంట్ చేయించుకున్నట్లు తెలియపర్చుచూ, సదరు వైద్యము నిమిత్తముగా ఖర్చుచేసిన మెడికల్ బిల్లు మొత్తము రూ.23,337/- రియింబర్సు చేయవలసినదిగా కోరుతూ సంబంధిత బిల్లులను జతపరచినారు.

సదరు అర్జీ మరియు బిల్లులను స్క్రూటినీ నిమిత్తము సూపరింటెండెంట్, గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్, విజయవాడ వారికి పంపగా, సూపరింటెండెంట్, గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్, విజయవాడ వారు వారి యొక్క లేఖ Rc.No.234/MR/G6II/14, Dt.10-04-2015 నందు శ్రీ కె.ప్రకాష్, ఆర్.జి.యమ్.కు రూ.10,000/-లు చెల్లించవచ్చునని ఆంధ్రప్రదేశ్ ఇంటిగ్రేటెడ్ మెడికల్ అటెండెన్సు రూల్సు 1972 రీడ్‌విత్ జి.వో.యం.యస్.నెం.74, హెచ్.యం.& F.W (K1) డిపార్టుమెంటు, ది.15.3.2005 ననుసరించి సిఫార్సు చేసినారు.

కనుక, సూపరింటెండెంట్, గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్, విజయవాడ వారు స్క్రూటినీ ద్వారా తెలియజేసిన మొత్తము రూ.10,000/-లను (పది వేల రూపాయిలు మాత్రమే) మెడికల్ రీయింబర్సుమెంటు క్రింద శ్రీ కె.ప్రకాష్, ఆర్.జి.యమ్. వారికి చెల్లించుటకుగాను స్థాయీ సంఘము వారి అనుమతి కోరుచున్న ఆఫీసు సూచన చదవడమైనది.

(Rc.C4-100714/2015).

12/138- SCR No.47, తేది:24-04-2015న గల వాయిదా తీర్మానమును చదవటమైనది.

శ్రీమతి యస్.విద్యాదేవి, రిటైర్డు రికార్డు అసిస్టెంట్, నగరపాలక సంస్థ వారు తన అర్జీ నందు ది.16-09-2014 నుండి ది.23-09-2014 వరకు తను ట్రీట్‌మెంటు నిమిత్తము శ్రీసాయిచంద్ర డెంటల్ కేర్, తెనాలి నందు ఇన్‌పేషంటుగా చేరి "Caries Teeth, 2 months" కు సర్జరీతో పాటుగా ట్రీట్‌మెంటు చేయించుకున్నట్లు తెలియపర్చుచూ సదరు వైద్యము నిమిత్తముగా ఖర్చు చేసిన మెడికల్ బిల్లు మొత్తము రూ.8,150/-లను రీయింబర్సు చేయవలసినదిగా కోరుతూ సంబంధిత బిల్లులను జతపరచినారు. దరిమిలా అర్జీతో పాటు బిల్లులను స్క్రూటినీ నిమిత్తము ది ప్రిన్సిపల్, గవర్నమెంటు డెంటల్ కాలేజ్ & హాస్పిటల్, విజయవాడ వారికి పంపగా వారు వారి యొక్క లేఖ Rc.No.33/GDCH/Acct/2014, dt.18-02-2015 నందు శ్రీమతి యస్.విద్యాదేవి, రిటైర్డు రికార్డు అసిస్టెంట్‌కు విజయవాడ వారికి చెల్లించవలసిన మొత్తము రూ.6,400/- ఆంధ్రప్రదేశ్ ఇంటిగ్రేటెడ్ మెడికల్ అటెండెన్సు రూల్సు 1972 రీడ్‌విత్ జి.వో.యం.యస్. నెం.74, హెచ్.యం. & F.W(K1) డిపార్టుమెంటు, ది.15.3.2005, జి.వో.యం.యస్. నెం.180, హెచ్.యం. అండ్ యఫ్.డబ్ల్యు. (K1)డిపార్టుమెంటు, ది.11-5-2006, జి.వో.యం. యస్.నెం. 105, హెచ్.యం.& F.W (K1) డిపార్టుమెంటు, ది.9-4-2007 మరియు G.O.Ms.No.397 HM&FW(K1) Dept., dt:14-11-08 ననుసరించి చెల్లించవచ్చునని సిపార్సు చేసినారు.

శ్రీ సాయి చంద్ర డెంటల్ కేర్ వారికి డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ , హైదరాబాదు వారు యిచ్చిన ఉత్తర్వులు నెం.46532/LC.B/2012, dt.17-04-2013 ప్రకారము మరియు జి.ఓ.యం.యస్. నెం.105 HM & FW (K1), Dept., dt.9-04-2007 ననుసరించి రూ.10,000/-లు చొప్పున ఒకేసారి మూడు బిల్లులు మంజూరు చేయుటకు ప్రభుత్వము వారు ఉత్తర్వులు యిచ్చియున్నారు.

కనుక ది ప్రిన్సిపల్, గవర్నమెంటు డెంటల్ కాలేజ్ & హాస్పిటల్, విజయవాడ వారు స్క్రూటినీ ద్వారా సిఫారసు చేసిన మొత్తము రూ.6,400/-లను (ఆరు వేల నాలుగు వందల రూపాయలు మాత్రమే) మెడికల్ బిల్లు రీయింబర్సుమెంటుగా శ్రీమతి యస్.విద్యాదేవి, రిటైర్డు రికార్డు అసిస్టెంట్‌కు విజయవాడ నగరపాలక సంస్థ వారికి చెల్లించుటకుగాను అనుమతి కోరుతూ వచ్చిన ఆఫీసు సూచనను చదవడమైనది. (Rc.C11-149074/2014/1)

13/139- SCR No.48, తేది:24-04-2015న గల వాయిదా తీర్మానమును చదవటమైనది.

శ్రీమతి యస్.విద్యాదేవి, రిటైర్డు రికార్డు అసిస్టెంట్, నగరపాలక సంస్థ వారు తన అర్జీ నందు ది.16-09-2014 నుండి ది.23-09-2014 వరకు తను ట్రీట్‌మెంటు నిమిత్తము శ్రీసాయిచంద్ర డెంటల్ కేర్, తెనాలి నందు ఇన్‌పేషంటుగా చేరి "Caries Teeth, 2 months" కు సర్జరీతో పాటుగా ట్రీట్‌మెంటు చేయించుకున్నట్లు తెలియపర్చుచూ సదరు వైద్యము నిమిత్తముగా ఖర్చుచేసిన మెడికల్ బిల్లు మొత్తము రూ.13,550/-లను రీయింబర్సు చేయవలసినదిగా కోరుతూ సంబంధిత బిల్లులను జతపరచినారు. దరిమిలా అర్జీతో పాటు బిల్లులను స్క్రూటినీ నిమిత్తము ది ప్రిన్సిపల్, గవర్నమెంటు డెంటల్ కాలేజ్ & హాస్పిటల్, విజయవాడ వారికి పంపగా వారు వారి యొక్క లేఖ Rc.No.33/GDCH/Acct/2014, dt.18-02-2015 నందు శ్రీమతి యస్.విద్యాదేవి, రిటైర్డు రికార్డు అసిస్టెంట్‌కు విజయవాడ వారికి చెల్లించవలసిన మొత్తము రూ.10,000/- ఆంధ్రప్రదేశ్ ఇంటిగ్రేటెడ్ మెడికల్ అటెండెన్సు రూల్సు 1972 రీడ్‌విత్ జి.వో.యం.యస్.నెం.74, హెచ్.యం. & F.W(K1) డిపార్టుమెంటు, ది.15.3.2005, జి.వో.యం. యస్.నెం.180, హెచ్.యం.అండ్ యఫ్.డబ్ల్యు. (K1)డిపార్టుమెంటు, ది.11-5-2006, జి.వో.యం.యస్.నెం.105, హెచ్.యం.& F.W (K1) డిపార్టుమెంటు, ది.9-4-2007 మరియు G.O.Ms.No.397 HM & FW(K1) Dept., dt:14-11-08 ననుసరించి చెల్లించవచ్చునని సిపార్సు చేసినారు.

శ్రీ సాయి చంద్ర డెంటల్ కేర్ వారికి డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్, హైదరాబాదు వారు యిచ్చిన ఉత్తర్వులు నెం.46532/LC.B/2012, dt.17-04-2013 ప్రకారము మరియు జి.ఓ.యం.యస్. నెం.105 HM & FW (K1), Dept., dt.9-04-2007 ననుసరించి రూ.10,000/-లు చొప్పున ఒకేసారి మూడు బిల్లులు మంజూరు చేయుటకు ప్రభుత్వము వారు ఉత్తర్వులు యిచ్చియున్నారు.

కనుక ది ప్రిన్సిపల్, గవర్నమెంటు డెంటల్ కాలేజ్ & హాస్పిటల్, విజయవాడ వారు స్క్రూటినీ ద్వారా సిఫారసు చేసిన మొత్తము రూ.10,000/-లను (పది వేల రూపాయలు మాత్రమే) మెడికల్ బిల్లు రీయింబర్సుమెంటుగా శ్రీమతి యస్.విద్యాదేవి, రిటైర్డు రికార్డు అసిస్టెంట్‌కు విజయవాడ నగరపాలక సంస్థ వారికి చెల్లించుటకుగాను అనుమతి కోరుతూ వచ్చిన ఆఫీసు సూచనను చదవడమైనది.
(Rc.C11-149074/2014/2)

14/140- SCR No.49, తేది:24-04-2015న గల వాయిదా తీర్మానమును చదవటమైనది.

శ్రీమతి యస్.విద్యాదేవి, రిటైర్డు రికార్డు అసిస్టెంట్, నగరపాలక సంస్థ వారు తన అర్జీ నందు ది.16-09-2014 నుండి ది.23-09-2014 వరకు తను ట్రీట్‌మెంటు నిమిత్తము శ్రీసాయిచంద్ర డెంటల్ కేర్, తెనాలి నందు ఇన్‌పేషంటుగా చేరి "Caries Teeth, 2 months" కు సర్జరీతో పాటుగా ట్రీట్‌మెంటు చేయించుకున్నట్లు తెలియపర్చుచూ సదరు వైద్యము నిమిత్తముగా ఖర్చుచేసిన మెడికల్ బిల్లు మొత్తము రూ.9,050/-లను రీయింబర్సు చేయవలసినదిగా కోరుతూ సంబంధిత బిల్లులను జతపరచినారు. దరిమిలా అర్జీతో పాటు బిల్లులను స్క్రూటినీ నిమిత్తము ది ప్రిన్సిపల్, గవర్నమెంటు డెంటల్ కాలేజ్ & హాస్పిటల్, విజయవాడ వారికి పంపగా వారు వారి యొక్క లేఖ Rc.No.33/GDCH/Acct/2014, dt.18-02-2015 నందు శ్రీమతి యస్.విద్యాదేవి, రిటైర్డు రికార్డు అసిస్టెంట్‌కు విజయవాడ వారికి చెల్లించవలసిన మొత్తము రూ.9,000/- ఆంధ్రప్రదేశ్ ఇంటిగ్రేటెడ్ మెడికల్ అటెండెన్సు రూల్సు 1972 రీడ్‌విత్ జి.వో.యం.యస్.నెం.74, హెచ్.యం. &F.W(K1) డిపార్టుమెంటు, ది.15.3.2005, జి.వో.యం. యస్.నెం.180, హెచ్.యం.అండ్ యఫ్.డబ్ల్యు. (K1)డిపార్టుమెంటు, ది.11-5-2006, జి.వో.యం. యస్.నెం. 105, హెచ్.యం.& F.W (K1) డిపార్టుమెంటు, ది.9-4-2007 మరియు G.O.Ms.No.397 HM&FW(K1) Dept., dt:14-11-08 ననుసరించి చెల్లించవచ్చునని సిఫార్సు చేసినారు.

శ్రీ సాయి చంద్ర డెంటల్ కేర్ వారికి డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్, హైదరాబాదు వారు యిచ్చిన ఉత్తర్వులు నెం.46532/LC.B/2012, dt.17-04-2013 ప్రకారము మరియు జి.ఓ.యం.యస్. నెం.105 HM & FW (K1), Dept., dt.9-04-2007 ననుసరించి రూ.10,000/-లు చొప్పున ఒకేసారి మూడు బిల్లులు మంజూరు చేయుటకు ప్రభుత్వము వారు ఉత్తర్వులు యిచ్చియున్నారు.

కనుక ది ప్రిన్సిపల్, గవర్నమెంటు డెంటల్ కాలేజ్ & హాస్పిటల్, విజయవాడ వారు స్క్రూటినీ ద్వారా సిఫారసు చేసిన మొత్తము రూ.9,000/-లను (తొమ్మిది వేల రూపాయలు మాత్రమే) మెడికల్ బిల్లు రీయింబర్సుమెంటుగా శ్రీమతి యస్.విద్యాదేవి, రిటైర్డు రికార్డు అసిస్టెంట్‌కు విజయవాడ నగర పాలక సంస్థ వారికి చెల్లించుటకుగాను అనుమతి కోరుతూవచ్చిన ఆఫీసు సూచనను చదవడమైనది.
**(Rc.C11-149074/2014/3)**

15/141- ది.18-11-2014వ తేదీన మరణించిన బి.కనకరాజు, వాచ్‌మెన్‌కి వారి భార్య అయిన శ్రీమతి బి.కళ్యాణి గారికి జిల్లా ఆడిట్ అధికారి, స్టేట్ ఆడిట్, మచిలీపట్నం వారి లేఖ నెం.S.A.No.MC/004480/F.P/P.2/2014-15, తేది.25-05-2015 నందు ఈ దిగువ తెల్పిన కుటుంబ పించను లాభములను, మరణించిన బి.కనకరాజు, వాచ్‌మెన్ వారి కుమారుడు అయిన శ్రీ బి.నాగేశ్వరరావుకు 2వ భాగమును రూ.82,295/-లను మరియు మరణించిన బి.కనకరాజు, వాచ్‌మెన్ వారి కుమార్తె అయిన కుమారి బి.దుర్గాభవానికి 3వ భాగమును రూ.82,295/-లను మరణ పారితోషికము నుండి చెల్లించుటకు సిఫార్సు చేసినారు.

1) మరణ పారితోషికమును లేటు బి.కనకరాజు, వాచ్‌మెన్ భార్య అయిన బి.కళ్యాణికి 1వ భాగమును రూ.82,295/-లు ఒకే మొత్తము గాను,
2) మరణ పారితోషికమును లేటు బి.కనకరాజు, వాచ్‌మెన్ వారి కుమారుడు అయిన శ్రీ బి.నాగేశ్వరరావుకు 2వ భాగమును రూ.82,295/-లను ఒకే మొత్తము గాను,
3) మరణ పారితోషికమును లేటు బి.కనకరాజు, వాచ్‌మెన్ వారి కుమార్తె అయిన కుమారి బి.దుర్గాభవానికి 3వ భాగమును రూ.82,295/-లను ఒకే మొత్తము గాను,
4) కుటుంబ పింఛను రూ.6,455/- పింఛను దారుడు మరణించిన మరుసటి తేదీ నుండి 7 సంవత్సరముల తర్వాత లేదా ది.18-11-2021 వరకు ఏది ముందైతే అంతవరకు, ఆ తదుపరి ది:19-11-2021 నుండి నెలకు రూ.3,873/-లు చొప్పున శ్రీమతి బి.కళ్యాణి, W/o లేటు బి.కనకరాజు, వాచ్‌మెన్‌కు చెల్లించబడును.

కావున సదరు కుటుంబ పించను లాభములను శ్రీమతి బి.కళ్యాణి, W/o లేటు బి.కనకరాజు, వాచ్‌మెన్‌కు మంజూరు చేయుటకుగాను అనుమతి కొరకు స్థాయీ సంఘము వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవడమైనది.

(Rc.C11-110377/2015)

16/142- ది.30-06-2015వ తేదీన పదవీ విరమణ చేయుచున్న శ్రీ యస్.దావీదు, రిటైర్డ్ వాచ్‌మెన్‌కు జిల్లా ఆడిట్ అధికారి, స్టేట్ ఆడిట్, మచిలీపట్నం వారి లేఖ యస్.ఏ.నెం.MC/004490/S.P/P.2/2015-16, తేది.24-06-2015 నందు ఈ దిగువ తెల్పిన పింఛను లాభములను సిఫార్సు చేసినారు.

